| మార్కు సువార్త 13వ అధ్యాయము | | Mark Chapter 13 |
|---|---|---|
| ఆయన దేవాలయములో నుండి వెళ్ళుచుండగా ఆయన శిష్యులలో ఒకడు- బోధకుడా, ఈ రాళ్ళుఏలాటివో ఈ కట్టడములేలాటివో చూడుమని ఆయనతో ననెను. | **1** | And as he went out of the **temple**, one of his disciples saith unto him, Master, see what manner of stones and what buildings are here! Matt 24:1, Luke 21:5 |
| అందుకు యేసు- "ఈ గొప్ప కట్టడములు చూచుచున్నావే రాతి మీద రాయి ఒకటైనను ఇక్కడ నిలిచి యుండకుండ పడద్రోయబడును" అని అతనితో చెప్పెను. | **2** | And Jesus answering said unto him, *Seest thou these great buildings? there shall not be left one stone upon another, that shall not be thrown down.* |
| ఆయన దేవాలయము ఎదుట ఒలీవల కొండ మీద కూర్చుని యుండగా పేతురు యాకోబు యోహాను అంద్రెయ అను వారు ఆయనను చూచి- | **3** | And as he sat upon the mount of Olives over against the temple, Peter and James and John and Andrew asked him privately, |
| ఇవి ఎప్పుడు జరుగును? ఇవన్నియు నెరవేరు కాలమునకు ఏ గురుతు కలుగును? అది మాతో చెప్పుమని ఆయనను ఏకాంతమందు అడుగగా, | **4** | Tell us, when shall these things be? and what shall be the sign when all these things shall be fulfilled? |
| యేసు వారితో ఇట్లు చెప్పసాగెను- "ఎవడును మిమ్మును మోసపుచ్చకుండ చూచుకొనుడి. | **5** | And Jesus answering them began to say, *Take heed lest any man deceive you:* |
| అనేకులు నా పేరట వచ్చి నేనే ఆయనను అని చెప్పి అనేకులను మోసపుచ్చెదరు. | **6** | *For many shall come in my name, saying, I am Christ; and shall deceive many.* |
| మీరు యుద్ధములను గూర్చియు యుద్ధ సమాచారము<br>లను గూర్చియు వినునప్పుడు కలవరపడకుడి ఇవి జరుగవలసియున్నవి గాని అంతము వెంటనే రాదు. | **7** | *And when ye shall hear of wars and rumours of wars, be ye not troubled: for such things must needs be; but the **end** shall not be yet.* |
| జనము మీదికి జనమును, రాజ్యము మీదికి రాజ్యమును లేచును, అక్కడక్కడ భూకంపములు కలుగును, కరవులు వచ్చును. ఇవే వేదనలకు ప్రారంభము. | **8** | ***For nation** shall rise against nation, and kingdom against kingdom: and there shall be earthquakes in **divers** places, and there shall be famines and troubles: these are the beginnings of sorrows.* Isa 19:2, Matt 24:7, Luke 21:10 |
| మిమ్మును గూర్చి మీరే జాగ్రత్త పడుడి, వారు మిమ్ములను సభల కప్పగించెదరు మిమ్మును సమాజమందిరములో కొట్టించెదరు, మీరు వారికి సాక్ష్యార్థమై అధిపతుల యెదుటను రాజుల యెదుటను నా నిమిత్తము నిలువబడెదరు. | **9** | *But take heed to yourselves: for they shall deliver you up to councils; and in the synagogues ye shall be **beaten**: and ye shall be brought before rulers and kings for my sake, for a testimony against them.* Matt 10:17, Acts 5:40 |
| సకల జనులకు సువార్త ముందుగా ప్రకటింప<br>బడవలెను. | **10** | *And the gospel must first be published among all nations.* |
| వారు మిమ్మును అప్పగించుటకు కొనిపోవునప్పుడు మీరు - ఏమి చెప్పుదుమాయని ముందుగా చింతింపకుడి. ఆ ఘడియలోనే మీకేమి ఇయ్యబడునో అదే చెప్పుడి చెప్పువాడు పరిశుద్ధాత్మయే గాని మీరు కారు. | **11** | *But when they shall lead you, and deliver you up, take no thought beforehand what ye shall **speak**, neither do ye premeditate: but whatsoever shall be given you in that hour, that speak ye: for it is not ye that speak, but the Holy Ghost.* Exo 4:12, Jer 1:7, Matt 10:19, Luke 12:11 |
| సహోదరుడు సహోదరుని, తండ్రి కుమారుని మరణమున కప్పగింతురు కుమారులు తలిదండ్రుల మీద లేచి వారిని చంపింతురు | **12** | *Now the **brother** shall betray the brother to death, and the father the son; and children shall rise up against their parents, and shall cause them to be put to death.* Micah 7:6, Matt 10:21, 10:35-36, Luke 12:53, Luke 21:16 |
| నా నామము నిమిత్తము అందరిచేత మీరు ద్వేషింపబడుదురు, అంతము వరకు సహించినవాడే రక్షణ పొందును. | **13** | *And ye shall be **hated** of all men for my name's sake: but he that shall endure unto the **end**, the same shall be saved.* Matt 10:22, 24:13, Luke 21:17 |
| మరియు నాశనకరమైన హేయవస్తువు నిలువరాని స్థలమందు నిలుచుట మీరు చూచునప్పుడు (చదువువాడు గ్రహించును గాక).- యూదయలో నుండు వారు కొండలకు పారిపోవలెను. | **14** | *But when ye shall see the **abomination** of desolation, spoken of by Daniel the prophet, standing where it ought not, (let him that readeth understand,) then let them that be in Judaea flee to the mountains:* Dan 9:27, Dan 12:11, Matt 24:15 |

| | | |
|---|---|---|
| మిద్దె మీద నుండు వాడు ఇంటిలో నుండి ఏదైనను తీసుకొని పోవుటకై దిగి అందులో ప్రవేశింప కూడదు. | 15 | *And let him that is on the housetop not go down into the house, neither enter therein, to take any thing out of his house:* |
| పొలములో నుండు వాడు తన వస్త్రము తీసుకొని పోవుటకు ఇంటిలోనికి తిరిగి రాకూడదు. | 16 | *And let him that is in the field not turn back again for to take up his garment.* |
| అయ్యో, ఆ దినములలో గర్భిణులకును పాలిచ్చువారి కిని శ్రమ. | 17 | *But woe to them that are with child, and to them that give suck in those days!* |
| అది చలి కాలమందు సంభవించ కూడదని ప్రార్థించుడి. | 18 | *And pray ye that your flight be not in the winter.* |
| అవి శ్రమగల దినములు. దేవుడు సృజించిన సృష్ట్యాది నుండి ఇది వరకు అంత శ్రమ కలుగలేదు, ఇక ఎన్నడును కలుగ బోదు. | 19 | *For in those days shall be* ***affliction,*** *such as was not from the beginning of the creation which God created unto this time, neither shall be.* Dan 12:1, Joel 2:2, Matt 24:21 |
| ప్రభువు ఆ దినములను తక్కువ చేయని యెడల ఏ శరీరియు తప్పించుకొనక పోవును ఏర్పరచబడిన వారి నిమిత్తము అనగా తాను ఏర్పరచుకొనిన వారి నిమిత్తము ఆయన ఆ దినములను తక్కువ చేసెను. | 20 | *And except that the Lord had shortened those days, no flesh should be saved: but for the elect's sake, whom he hath chosen, he hath shortened the days.* |
| కాగా - ఇదిగో క్రీస్తు ఇక్కడనున్నాడు. అదిగో అక్కడనున్నాడు అవి ఎవడైనను మీతో చెప్పిన యెడల నమ్మకుడి. | 21 | *And then if any man shall say to you, Lo, here is Christ; or, lo, he is there; believe him not:* |
| ఆ కాలమందు అబద్ధపు క్రీస్తులును అబద్ధపు ప్రవక్తలును వచ్చి సాధ్యమైన యెడల ఏర్పరచబడిన వారిని మోసపుచ్చుటకై సూచక క్రియలను, మహత్కార్యములను అగపరచెదరు. | 22 | *For false Christs and false prophets shall rise, and shall shew signs and wonders, to seduce, if it were possible, even the elect.* Deut 13:1 |
| మీరుజాగ్రత్తగానుండుడి ఇదిగో సమస్తమును మీతో ముందుగా చెప్పియున్నాను. | 23 | *But take ye heed: behold, I have foretold you all things.* |
| ఆ దినములలో ఆ శ్రమ తీరిన తరువాత చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు తన కాంతిని ఇయ్యడు. | 24 | *But in those days, after that tribulation, the sun shall be darkened, and the moon shall not give her light,* |
| ఆకాశము నుండి నక్షత్రములు రాలును, ఆకాశమందలి శక్తులు కదలింపబడును. | 25 | *And the stars of heaven shall fall, and the powers that are in heaven shall be shaken.* Isa 13:10 Matt 24:29 Luke 21:26 |
| అప్పుడు మనుష్య కుమారుడు మహా ప్రభావముతోను మహిమతోను మేఘారూఢుడై వచ్చుట చూచెదరు. | 26 | *And then shall they see the Son of man coming in the clouds with great power and glory.* Dan 7:13, Matt 24:30, Luke 21:27 |
| అప్పుడాయన తన దూతలను పంపి భూమ్యంతము మొదలుకొని ఆకాశాంతము వరకు నలుదిక్కుల నుండి తాను ఏర్పరచు కొన్నవారిని పోగు చేయించును. | 27 | *And then shall he send his angels, and shall gather together his elect from the four winds, from the uttermost part of the earth to the uttermost part of heaven.* |
| అంజూరపు చెట్టును జూచి యొక ఉపమానము నేర్చుకొనుడి. దాని కొమ్మ ఇంక లేతదై చిగురించునప్పుడు వసంత కాలము సమీపముగా నున్నదని మీకు తెలియును. | 28 | *Now learn a parable of the fig tree; When her branch is yet tender, and putteth forth leaves, ye know that summer is near:* |
| ఆప్రకారమే మీరు ఈసంగతులు జరుగుట చూచు నప్పుడు ఆయన సమీపముననే ద్వారము దగ్గరనే యున్నాడని తెలిసి కొనుడి. | 29 | *So ye in like manner, when ye shall see these things come to pass, know that it is nigh, even at the doors.* |
| ఇవన్నియు జరుగు వరకు ఈ తరము గతింపదని నిశ్చయముగా మీతో | 30 | *Verily I say unto you, that this generation shall not pass, till all these things be done.* |

| | | |
|---|---|---|
| చెప్పుచున్నాను. | | |
| ఆకాశమును భూమియును గతించును గాని నా మాటలు గతింపవు. | **31** | *Heaven and earth shall* ***pass*** *away: but my words shall not pass away*Psa 102:26, Isa 51:6, Jer 31:36, Matt 24:35, Luke 21:33, Heb 1:11 |
| ఆ దినమును గూర్చియు, ఆ ఘడియను గూర్చియు తండ్రి తప్ప ఏ మనుష్యుడైనను, పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు. | **32** | *But of that day and that hour knoweth no man, no, not the angels which are in heaven, neither the Son, but the Father.* |
| జాగ్రత్త పడుడి- మెలకువగా నుండి ప్రార్థన చేయుడి ఆ కాలమెప్పుడు వచ్చునో మీకు తెలియదు. | **33** | *Take ye heed,* ***watch*** *and pray: for ye know not when the time is.* Matt 24:42, Matt 25:13, Luke 21:36, 1st Cor 16:13 |
| ఒక మనుష్యుడు తన దాసులకు అధికారమిచ్చి ప్రతి వానికి వాని వాని పని నియమించి-మెలకువగా నుండుమని ద్వారపాలకునికి ఆజ్ఞాపించి ఇల్లు విడచి దేశాంతరము పోయినట్టే (ఆ కాలము ఉండును) | **34** | *For the Son of Man is as a man taking a far journey, who left his house, and gave authority to his servants, and to every man his work, and commanded the porter to watch.* |
| ఇంటి యజమానుడు ప్రొద్దుగ్రుంకి వచ్చునో అర్థరాత్రి వచ్చునో కోడి కూయునప్పుడు వచ్చునో తెల్లవారు నప్పుడు వచ్చునో ఎప్పుడు వచ్చునో మీకు తెలియదు. మీరు మెలకువగా నుండుడి | **35** | *Watch ye therefore: for ye know not when the master of the house cometh, at even, or at midnight, or at the cockcrowing, or in the morning:* |
| ఆయన ఆకస్మాత్తుగా వచ్చి మీరు నిద్రపోవుట చూచునేమో | **36** | *Lest coming suddenly he find you sleeping.* |
| నేనుమీతోచెప్పుచున్నది అందరితోను చెప్పుచున్నాను మెలకువగా నుండుడి" అని చెప్పెను. | **37** | *And what I say unto you I say unto all, Watch.* |